


2 లో..

**మాటూరు ఎం పి హెచ్ ఎ విజయరానికి షోకేజ్ నోటీస్**

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 17 ఫిబ్రవరి 2026 పేజీలు : 14

# జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు అధికారులు కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్గొండ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

: పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలకు నూతనంగా పాలకవర్గం కొలువుతీరినందున ప్రజాప్రతినిధులను సమన్వయము చేసుకుంటూ క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల వద్ద నుండి ...మిగతా 2లో

2 లో..

## దళితులను రక్షించెందుకే జాతీయ ఎస్సీ కమిషన్...



దళితులను రక్షించేందుకు జాతీయ ఎస్సీ కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ స్పష్టం చేశారు. సోమవారం కోదాడ పట్టణంలో ఇటీవల పోలీసు లాక్ అప్ డెత్ కు గురైన కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించారు.

## ప్రమాణ స్వీకారం వేళ.. సాంప్రదాయాల కలబోత..!

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 16,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం జరిగిన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం వేళ బంజారా సాంప్రదాయ దుస్తులు ధరించి 12వ వార్డు కౌన్సిలర్ ధీరావత్ స్వర్ణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.





జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

## చెరువులు, కుంటల్లో ఆక్రమణలను గుర్తించి నివేదిక సమర్పించాలి


**నల్గొండ ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

అన్ని మున్సిపాలిటీలు, జిల్లా కేంద్రంతో సహా చెరువులు, కుంటల్లో ఆక్రమణలను గుర్తించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాలోని చెరువులు, కుంటలలో ఆక్రమణలు, కలుషిత వ్యర్థాలపై ...మిగతా 2లో

## మాటూరు ఎం పి హెచ్ ఎ విజయరానికి షోకేజ్ నోటీస్

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**





యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు పల్లె దావకాలలో అనధికారిక విధులకు గైర్హాజర్ అయిన ఎంపీహెచ్ఏ విజయరానికి జిల్లా కలెక్టర్ హనుమంతరావు షోకేజ్ నోటీస్ సోమవారం జారీ చేశారు. ఈ సందర్భంగా మోటకొండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల, మాటూరు గ్రామంలోని పల్లె దావకాలను ఆకస్మిక తనిఖీ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు ఓపికి ఎంతమంది వస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో డాక్టర్ మెడికల్ సిబ్బంది అందరూ వచ్చారా లేదా హాజర్ రిజిస్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన సోమయ్య అనే రుద్దండి కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి ఎందుకు వచ్చారు ఏమి సమస్య ఉంది అని అడిగి తెలుసుకున్నారు. సోమయ్య తన భార్యకు జ్వరం వచ్చిందని చెప్పడంతో సిబ్బంది వారి ఇంటికి వెళ్లి మందులు ఇచ్చి రావాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు అన్ని ఇస్తున్నారా లేదా అని రోగులను అడిగారు. డాక్టర్ సిబ్బంది అందరూ సమయపాలన పాటించి ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళితులను రక్షించేందుకే జాతీయ ఎస్సీ కమిషన్...

**రాజేష్ హత్య కేసు పై జాతీయ ఎస్సీ కమిషన్ అధికారులపై ఆగ్రహం...**

**కర్ల రాజేష్ హత్య కేసు పై చార్జ్ షీట్ ఎందుకు వేయలేదు...**

**సీఐతోపాటు వెంటనే ఎస్ఐని సస్పెండ్ చేయాలి...**

**రాజేష్ డెడ్ బాడీ ని రీపోస్టుమార్టం చేయాలి...**

**కమిషన్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోతే ఎస్సీ ఎస్టీ సెక్షన్ 4 ప్రకారం అధికారులు అందరికీ చర్యలు తప్పవు...**

**రాజేష్ తల్లి కి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేయాలి...**

**జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ స్పష్టం....**

కోదాడ రూరల్,ఫిబ్రవరి 16( ప్రజాజ్యోతి )

దళితులను రక్షించేందుకు జాతీయ ఎస్సీ కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ స్పష్టం చేశారు. సోమవారం కోదాడ పట్టణంలో ఇటీవల పోలీసు లాక్ అప్ డెత్ కు గురైన కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేష్ తల్లి లలితమ్మతో రాజేష్ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ నుండి మంజూరైన పెన్షన్ పత్రాన్ని జిల్లా కలెక్టర్ నందలాల్ పవర్,అడిషనల్ డీజీ చౌహాన్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సమక్షంలో అందజేశారు. అనంతరం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో ఉన్నత స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కేసు వివరాలను అధికారులతో దర్యాప్తు చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్ల రాజేష్ కేసు పత్రికల్లో చూసి ఎస్సీ కమిషన్ సుమోటో కింద కేసు నమోదు చేసిందన్నారు.కమిషన్ కేసులో ప్రవేశించిన అనంతరం ఎఫ్ఐఆర్ చేశారని అంతకుముందు జరగలేదన్నారు.రాజేష్ మృతి పై నేటి వరకు ఛార్జ్ షీట్ ఎందుకు వేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులో బాధ్యులైన సిఐని సస్పెండ్ చేయడమే కాదు ఎస్పైని వారం రోజుల్లో సస్పెండ్ చేయాలని అడిషనల్ డీజీ,జిల్లా ఎస్పీని ఆదేశించారు.పది రోజుల్లో రీ పోస్టుమార్టం చేసి నివేదికను అందించాలని ఆదేశించారు.జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సెక్షన్ 4 ప్రకారం కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు జవాబు ఇవ్వకపోతే నిర్లక్ష్యపు చట్టం ప్రకారం సస్పెన్షన్ తో పాటు ఆరు నెలలు జైలు ఉంటుందని హెచ్చరించారు.రాజేష్ తల్లికి మూడు రోజుల్లో ఉద్యోగం, పెన్షన్, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, మూడు ఎకరాల భూమి ఆరు నెలల్లో ఇచ్చేందుకు కలెక్టర్ అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, అడిషనల్ డీజీ చౌహాన్, కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ పవర్, ఎస్పీ నరసింహ,ఆర్డీవో సూర్యనారాయణ,డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవిందు నరేష్ మాదిగ,ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి




ఏపూరి రాజు మాదిగ

**34 వ వార్డు కౌన్సిలర్ గంధం బాలేంద్ర పాండు,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి**

వంగవీటి శ్రీను,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు యలమర్తి రాము,కొండపల్లి ఆంజనేయులు, వడ్డేపల్లి కోటేష్, యాతాకుల రాజన్న, కుడుముల శ్రీను,ఏపూరి సత్యరాజు,పిడమర్తి వెంకట్రావు , బిజెపి నుండి నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య, అంజి యాదవ్,బచ్చలకూరి ప్రసాద్, చింత్రాల బాలచంద్రుడు పాల్గొన్నారు.

## చెరువులు, కుంటల్లో ఆక్రమణలను గుర్తించి నివేదిక సమర్పించాలి జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సంయుక్త సమీక్ష నిర్వహించారు. ముందుగా అందరు మున్సిపల్ కమిషనర్లు అలాగే ఇరిగేషన్ అధికారులు వారి వారి పరిధిలోని ప్రభుత్వ చెరువులు, కుంటల్లో ఏమైనా ఆక్రమణలు ఉన్నట్లయితే గుర్తించి ప్రాధాన్యత క్రమంలో వారం రోజుల్లో నివేదిక పంపించాలని ఆదేశించారు. అలాగే ఆయా చెరువులు, కుంటలలో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భవిష్యత్తులో చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ రమణారెడ్డి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి నాగార్జున, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు అధికారులు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

దరఖాస్తులను స్వీకరించారు.

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను సవ్యంగా నిర్వహించిన అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. హై కోర్ట్, ఎస్సీ,ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్, లోకాయుక్తలలో పెండింగ్ లో ఉన్న కేసులను శాఖల వారీగా చదివి వాటికి వెంటనే కౌంటర్ ఫైల్ చేయాలని,కోర్ట్ కేసులను డిస్పోషల్ చేస్తే వెంటనే కలెక్టర్ కార్యాలయంలో సమాచారం సమర్పించాల్సిందిగా ఆదేశించారు.డి ఆర్ డి ఓ, మెప్మా పి డి అలాగే ఎల్ డి ఎం లు సమన్వయంతో ఇందిరా మహిళా శక్తి లో భాగంగా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేలా మహిళా సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని చేప్పారు. మార్చి 31 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చూసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆర్ ౘ బి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను హౌసింగ్ శాఖకు అప్పగించి వాటిని



లబ్ధిదారులకు పంపిణి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 33 జిల్లా అధికారులకు 49,మొత్తం 82 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులన్నింటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచవద్దనిఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.



# ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ గా బాలమణి, వైస్ చైర్ పర్సన్ ఆంజనేయులు



ఆలేరు ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్ గా బీజాని బాలమణి, వైస్ చైర్ పర్సన్ గా అంగిడి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పుష్పగుచ్ఛం వారికి అందజేసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వానరాశి మరియమ్మ మార్కు, పస్తం ఆంజనేయులు, మల్లెల సరిత శ్రీకాంత్, జూకంటి సంపత్, జట్ట నీరజ సిద్ధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొలువు దీరిన నూతన పాలక వర్గం

**-చైర్మన్‌గా దొంతగాని శ్రీనివాస్ గౌడ్**

**-వైస్ చైర్మన్ గా తన్నీరు మల్లికార్జున్ రావు**

హుజూర్ నగర్ ఫిబ్రవరి16 (ప్రజా జ్యోతి)

హుజూర్ నగర్ మున్సిపల్ నూతన చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక పూర్తయింది. చైర్మన్ అభ్యర్థిగా దొంతగాని శ్రీనివాస్ గౌడ్ పేరును 21వ వార్డు కౌన్సిలర్ తన్నీరు మల్లికార్జున్ రావు ప్రతిపాదించిగా 23వార్డు కౌన్సిలర్ అట్లూరి మంజుల బలపర్చారు. ఇతరులెవ్వరు పోటీలో లేని కారణంగా దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక ఏకగ్రీవమైంది. దీంతో సోమవారం హుజూర్ నగర్ మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్‌గా తన్నీరు మల్లికార్జున్ రావు పేరును 28వ వార్డు కౌన్సిలర్ నందిగామ శ్రీనివాస్ ప్రతిపాదించగా 27వ వార్డు కౌన్సిలర్ తండు ప్రసాద్ బలపర్చారు. పోటీలో ఇతరులెవ్వరు లేని కారణంగా తన్నీరు మల్లికార్జున్ రావు ఎన్నిక ఏకగ్రీవమవ్వగా హుజూర్ నగర్ మున్సిపాలిటీ నూతన వైస్ చైర్మన్‌గా తన్నీరు మల్లికార్జున్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...విజయం కేవలం వ్యక్తిగత గెలుపు కాదని ప్రజలు ఇచ్చిన రాజకీయ తీర్పు అని శ్రీనివాస్ అన్నారు. ఈ ఫలితం స్థానిక రాజకీయాల్లో స్పష్టమైన మార్పుకు సంకేతమని ప్రజలు అభివృద్ధి మరియు బాధ్యతాయుతమైన పాలనకే మద్దతు ఇచ్చారని తెలిపారు. మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన మరియు పారదర్శక పరిపాలన తమ ప్రధాన లక్ష్యమని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి నిర్ణయం తీసుకుంటామని దొంతగాని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, కమిషనర్ శ్రీనివాస్, శానిటర్ ఇన్స్పెటర్ అశోక్, మున్సిపల్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ మున్సిపాలిటీలో కొలువుదీరిన నూతన పాలకవర్గం






## కౌన్సిలర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించిన సబ్ కలెక్టర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 16,( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ మున్సిపాలిటీలో సోమవారం నూతన పాలకవర్గం కొలువుదీరింది. రెండవ విడత సాధారణ మున్సిపల్ ఎన్నికలు ఇటీవల ముగియగా, ఈనెల 13న ఓట్ల లెక్కింపు కార్యక్రమం ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్న నేపథ్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మిర్యాలగూడలో మొత్తం 48 మంది కౌన్సిలర్లు గా గెలుపొందగా, 29వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన జావీద్ అనివార్య కారణాల వల్ల రాకపోవడంతో మిగిలిన 47 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. 31 స్థానాలలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లే గెలుపొందగా చైర్మన్,వైస్ చైర్మన్ గా అధికారులు వారికి అవకాశం ఇచ్చారు. జనరల్ మహిళకు రిజర్వు అయిన ఆ సీట్లో చైర్మన్ గా 31వ వార్డు కౌన్సిలర్ చిలుకూరి సుధ బాలకృష్ణ, వైస్ చైర్మన్ గా 41వ వార్డు కౌన్సిలర్ గుడిపాటి శిరీష నవీన్ ల పేర్లు ఏకగ్రీవంగా ప్రతిపాదనకు రావడంతో సబ్ కలెక్టర్ నిబంధనల మేరకు వారినే నియమిస్తూ ప్రమాణ స్వీకారం చేయించారు. వారి ఎన్నికను ధ్రువీకరిస్తూ ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ కౌన్సిలర్ల సమక్షంలో చైర్మన్, వైస్ చైర్మన్ లను వారి చాంబర్లో సీట్లపై కూర్చోబెట్టి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, మిర్యాలగూడ తహసిల్దార్ పి. శ్రీనివాస్, మెప్మా అధికారి బక్కయ్య, మున్సిపల్ డి ఈ వెంకన్న, రెవెన్యూ అధికారి జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు

ఆలేరు ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి

ప్రజా పాలన పల్లెల్లో కాదు పట్టణాలలో కూడా కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా మారిందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారానికి వారు హాజరై మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలో ఆరు మున్సిపాలిటీ కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకుందన్నారు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు గాని ఎమ్మెల్సీ ఎన్నికల గాని ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలు గాని ఇప్పుడు జరిగినటువంటి మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఓటు శాతం పెరిగిందన్నారు. పేదల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఉంటుందని నమ్మి ఓట్లు వేసిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. యాదాద్రిలో రెండు మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీకి ఘనవిజయం సాధించాయన్నారు. పార్టీలకు అతీతంగా ఆలేరును అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. అందుకు ప్రతి ఒక కౌన్సిలర్ రోజు వార్డులలో తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి, మున్సిపల్ చైర్మన్ బీజాని బలమని భాస్కర్, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీపీ అశోక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్, సిపిఎం జిల్లా నాయకులు ఇక్బాల్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు






# ఈ నెల 23న జరిగే సంత్ సేవలాల్ జయంతి ఉత్సవాలకు భారీగా తరలి రావాలి

## -ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 16,( ప్రజాజ్యోతి ):**

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఈనెల 23న మిర్యాలగూడలో ఘనంగా జరుపుకోవాలని ఎంఎల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారంమిర్యాలగూడ బంజారా భవన్ లో జరిగిన గిరిజన ప్రజాప్రతినిధులు, నాయకులు,ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంత్ సేవాలాల్ మహారాజ్ సూచించిన మార్గంలో బంజారా సోదరులు నడవాలని కోరారు. తండా ల నుండి పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పార్టీలకతీతంగా జరగనున్న సేవాలాల్ జయంతి ఉత్సవాలను వినూత్న రీతిలో చేసి సేవాలాల్ గొప్పతనాన్ని ప్రజల్లో తీసుకుపోవాలని సూచించారు. కార్యక్రమం



విజయవంతనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అధికారికంగా జరిగే ఈ కార్యక్రమానికి వివిధ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్,నాగు నాయక్, రవితేజ నాయక్, మానియా నాయక్, హాతిరాం నాయక్, సర్పంచులు శంకర్,రవి, ఉద్యోగ సంఘ నాయకులు మాలోత్ దశరథ నాయక్, ధర్మా తిరుపతి,కృష్ణ కాంత్, సైదులు,మక్లా, భీమ్లా, జనార్దన్,బాబు, శ్రీను రవీందర్,శ్రీహరి పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నియామకం

**హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా గెల్లి రవి**

హుజూర్ నగర్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి): హుజూర్ నగర్



పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం సేవలందించిన తన్నీరు మల్లికార్జున్ కు సోమవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ గా తన్నీరు మల్లికార్జున్ నియామకమైనారు. తిరిగి ఈయన ఫిబ్రవరి 2028 న మున్సిపల్ చైర్మన్ గా నియమించబడునున్నారు.దీంతో గేల్లి రవి ని హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులుగా నియమిస్తూ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.వర్కింగ్ ప్రెసిడెంట్ గా సుంకరి శివరాం యాదవ్, జనరల్ సెక్రటరీగా తేజావత్ రాజా, జాయింట్ సెక్రటరీగా గంజి శివను నియామకం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు అభిమానులు వారికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, కౌన్సిలర్ ఎడ్ల విజయ్, అదెల శ్రీనివాస్,అమరబోయిన సతీష్ పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

### మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా పందిరి గీతా రమేష్, వైస్ చైర్మన్ గా గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు ఎన్నిక

**చిట్యాల ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చిట్యాల పట్టణంలో మున్సిపల్ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన 12 మంది కౌన్సిలర్ల చే సోమవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో





ఇంచార్జి అధికారి జి. ఎం జి సతీష్ కుమార్ కౌన్సిలర్ చే ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం చేసిన వారు 1వ వార్డ్ నాగిళ్ళ సుధాకర్ అలియాస్ కావేరి (ట్రాన్స్ జెండర్), 2వ వార్డ్ షేక్ షబానా అజీమ్, 3వ వార్డు గాలి యాదమ్మ లింగయ్య, 4వ వార్డ్ కోనేటి ఎల్లయ్య, 5వ వార్డు గుండబోయిన శ్రీలక్ష్మి సైదులు, 6వ వార్డు జెర్రిపోతుల సత్యనారాయణ గౌడ్, 7వ వార్డు కుక్కల లత రాజేష్, 8వ వార్డు కుక్కల మోహన్, 9వ వార్డు ఏర్పుల పరమేష్,10వ వార్డు నిమ్మనగోటి శ్రీనివాస్,11వ వార్డు మునగాల సందీపా రామిరెడ్డి 12వ వార్డు పందిరి గీతా రమేష్ అనంతరం మున్సిపాలిటీ చైర్పర్సన్, వైస్ చైర్మన్ ల ఎన్నిక నిర్వహించారు. చైర్మన్ అధికార పార్టీ అభ్యర్థి 12వ వార్డు కౌన్సిలర్ పందిరి రమేష్ గీతా రమేష్, వైస్ చైర్మన్ గా ఐదవ వార్డ్ కౌన్సిలర్ గుండెబోయిన శ్రీ లక్ష్మి సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ మున్సిపల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 50 కిలోల బియ్యం అందజేత

**ఆలేరు ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గొలనుకొండ గ్రామానికి చెందిన లక్ష్మి, కట్కూరి నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సోమవారం పరామర్శించి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇందూరి యాదిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, ఉపసర్పంచ్ యాదగిరి, మాజీ ఎంపిటిసి లక్ష్మీరామయ్య, ఓబిసి మండల అధ్యక్షులు మధు, బీర్ల యువసేన అధ్యక్షులు లగ్గాని కుమార్, నాయకులు యాదగిరి ,రామకృష్ణారెడ్డి, వేణు ,ఉప్పలయ్య, యాదగిరి సాయిలు





తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ మేయర్ గా బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ గా ఎండి అష్రఫ్ అలీ మహమ్మద్

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. నల్గొండ కార్పొరేషన్ తొలిమేర్ గా 32 వ డివిజన్ కార్పొరేటర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్ గా 45వ డివిజన్ కార్పొరేటర్ ఎండి అష్రఫ్ అలీ ఆమెర్ మహమ్మద్ ఎన్నికయ్యారు. సోమవారం నల్లగొండ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో మేయర్ డిప్యూటీ మేయర్ లతో పాటు 48 డివిజన్లో కార్పొరేటర్లు ప్రమాణ స్వీకార కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరయ్యారు. స్పెషల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ మేయర్, డిప్యూటీ మేయర్ లతోపాటు కార్పొరేటర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.





# మాజీ వార్డ్ మెంబర్ బండి రజిత కు సన్మానం

**ఆలేరు ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని తూర్పు గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కో కన్వీనర్ బండి రాజు, మాజీ వార్డ్ మెంబర్ బండి రజితను బసవలింగేశ్వర స్వామి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు వంగపల్లి అంజయ్య స్వామి మర్యాదపూర్వక కలిసి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసి శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలు శివపార్వతుల కళ్యాణం రేణుక మదకళ్యాణం ప్రసాదం అందజేశారు.

# కొమ్మిడి సంజీవరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి



**అడ్డగూడూరు ఫిబ్రవరి16(ప్రజాజ్యోతి)**

అడ్డగూడూరు మండల పరిధిలోని చౌళ్ల రామారం గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి సోదరుడు సంజీవ రెడ్డి ఇటీవల మరణించడంతో సోమవారం రోజున మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వారి నివాసానికి వెళ్ళి కొమ్మిడి సంజీవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి. కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి , రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి , గుజ్జ యుగేందర్ రావు , మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోదుగులమల్లెపల్లి గ్రామంలో శివరాత్రి ఉత్సవాలు

చింతపల్లి ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి) శివరాత్రి ఉత్సవాలు నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున నుండే దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చింతపల్లి మండలంలోని మోదుగులమల్లెపల్లి గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శివరాత్రి పర్వదిన పురస్కరించుకొని దేవాలయంలో శివనామస్వరణతో మారుమ్రోగింది. ఈ ఉత్సవాలు గ్రామ సర్పంచి ముద్దం మల్లేష్ గౌడ్ చేతులమీదుగా జరగడంతో గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొని అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. ఆంజనేయ స్వామినీ దర్శించుకొని ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహిస్తూ మొక్కలు చెల్లించుకున్నారు. దేవాలయాన్నీ ప్రత్యేక అలంకరణతో సర్వ సుందరంగా ముస్తాబు చేశారు. భక్తులు నియమా నిష్ఠలతో ఉపవాస దీక్షలు భూని స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ముద్దం మల్లేష్,ఉప సర్పచి ,వార్డు సబ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపే పవిత్ర దినం మహాశివరాత్రి

**పలు శివాలయాలలో అన్నదానం చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల కృష్ణారెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి) : మహాశివరాత్రి పర్వదినం భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని తీసుకువస్తున్నదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చెల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంతో పాటు అల్లెం దేవి చెరువు, సర్వేల్, గుజ్జ గ్రామాలలోని శివాలయాలలో సోమవారం చలమల కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాలలో ఊరేగింపుగా తీసుకువెళ్లిన శివపార్వతుల దేవత మూర్తులను ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయాలలోకి చేర్చారు. ఈ సందర్భంగా చలమల కృష్ణారెడ్డిని దేవాలయాల కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం చల్లమల్ల కృష్ణారెడ్డి సొంత ఖర్చులతో భక్తులకు అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా చలమల కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం



చేస్తానని వివరించారు. అలాగే ప్రతి భక్తులు తమ జీవితంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పొందాలని కోరారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో స్థానిక దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు, యువతి యువకులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# శుభ ఘడియలు షురూ..

**-19 నుంచి శుభ ముహూర్తాలు**

**-మోగనున్న భజంత్రీలు**

**-ఆరు నెలలు వివాహాలకు అనుకూలం**

**నిడమానూరు, ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి):**

మాఘమాసం అంటేనే శుభముహూర్తాలకు నెలవు అన్నట్లుగా ఉంటుంది. ఈ ఏడాది ఈ మాసంలో శుభ ముహూర్తాలు లేకపోవడంతో.. వివాహాలు జరగడం లేదు. గతేడాది నవంబర్ 26న మార్గశిర శుద్ధ దశమి నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి 17వ తేదీ మాఘ బహుళ అమావాస్య వరకు శుక్ర మౌఢ్యమి ఉంది. దీంతో శుభకార్యాలు లేకుండా పోయాయి. కానీ ఫిబ్రవరి 19 నుంచి మార్చి 11 లోపు కొన్ని శుభ ముహూర్తాలున్నాయి. మార్చిలో ఉగాది, శ్రీరామనవమి తర్వాత వివాహ ముహూర్తాలు ఉన్నాయి. ఫిబ్రవరి 5 నుంచి మంచి తిథులు ప్రారంభమైనప్పటికీ, ఈ నెల 19 నుంచి వివాహాలు, గృహప్రవేశాలు, నూతన కార్యక్రమాలకు మరింత అనుకూల సమయం మొదలవుతుందని వేద పండితులు సూచిస్తున్నారు. కల్యాణ మండపాలకు డిమాండ్ మంచిరోజులు ప్రారంభం అవుతుండడంతో ఇప్పటికే వివాహ తేదీలు నిర్ణయించుకున్నవారితో నల్లగొండ జిల్లాలోని షాపింగ్ మాల్స్, బంగారం దుకాణాలు సందడిగా మారాయి. వంటలు, స్వీట్లు తయారీ వినియోగించే కిరాణా దుకాణాలు, పూలదండలు, పూజా సామగ్రి దుకాణాల్లో గిరాకీ ప్రారంభమైంది. లగ్నపత్రికల ప్రింటింగ్ ప్రెస్లు, బ్యాండ్, క్యాటరింగ్ కు ఆర్డర్లు ఇస్తున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలలోని ఫంక్షన్హాళ్లు, కల్యాణ మండపాలను బుకింగ్ చేసుకుంటున్నారు.

**-ఆరు నెలలు బాజా భజంత్రీలే..**

ఫిబ్రవరి 5 నుంచి మంచి తిథులు ఉన్నా.. ఈ నెల 19 నుంచి జూలై వరకు మంచి మూహూర్తులు ఉన్నాయని వేద పండితులు చెబుతున్నారు. ఫిబ్రవరిలో 20, 21, 22, 25 మార్చి5, 6, 7, 8, 11, 12, ఏప్రిల్ 1, 2, 3, 4, 8, 10, 11, 12, 29, 305 ముహూర్తాలున్నాయి. మేలో 1, 3, 6, 8, 9, 10, జూన్ 20, 24, 25, జూలై 1, 2, 3, 5, 8, ఆగస్టు 16, 20, 21, 23, 26, 27, 30, సెప్టెంబర్ 5 .. అక్టోబర్ 4, 6, 7తేదీలు.. నవంబర్ 13,14, 15,18,20,21,22,26, డిసెంబర్ 3, 12, 13, 18, 19, 20, 31వ తేదీలో మంచి మూహూర్తాలు ఉన్నట్లు వేద పండితులు వెల్లడించారు. దాదాపు ఆరు నెలల పాటు పెళ్లిళ్లకు అనువైన కాలం ఉండటంతో జిల్లాలో వేలసంఖ్యలో శుభకార్యాలు జరిగే అవకాశముంది

**-అన్నీ మంచి రోజులే....వెనిగండ్ల శ్రీనివాస్ శర్మ,**

ఈ నెల 19 నుంచి వివాహా లకు మంచి ముహూర్తాలు న్నాయి. ఫిబ్రవరి నుంచి జూలై వరకు గహప్రవేశాలు, వివాహాలు, నూతన కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు. వెనిగండ్ల శ్రీనివాస్ శర్మ, మోహన్ శర్మ, పండితులు తెలిపారు.జిల్లాలో పెద్ద ఎత్తున శుభకార్యాలు జరుగుతాయి.



# కాటేపల్లిలో టైర్ల కంపెనీ నుంచి దట్టమైన పొగ

**ఆలేరు, ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి)**





యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామ పరిధిలో ఉన్న శ్రీజ టైర్ల కంపెనీ నుంచి శనివారం సాయంత్రం దట్టమైన పొగ వెలువడిన ఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి కొంత దూరంలో ఉన్న టైర్ల కంపెనీ నుంచి సాయంత్రం సమయంలో నల్లటి పొగలు ఎగిసిపడ్డాయి. కంపెనీకి ఆనుకుని ఉన్న పొలాల్లో పని చేస్తున్న రైతులు ఈ దృశ్యాన్ని గమనించి భయభ్రాంతులకు గురయ్యారు. చాలాసేపటి వరకు పొగ చుట్టుప్రక్కల వ్యాపించడంతో ఏం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సూచనలు ఉన్నప్పటికీ కంపెనీ కార్యకలాపాలు నిలిపివేయలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక సమీపంలోని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కంపెనీ యాజమాన్యాన్ని సంప్రదించగా, ప్రస్తుతం ఎటువంటి ఉత్పత్తి కార్యకలాపాలు నిర్వహించడం లేదని తెలిపారు. చిన్న స్థాయిలో పొగ వచ్చినప్పటికీ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. కంపెనీలో ప్రస్తుతం మరమ్మత్తు పనులు మాత్రమే జరుగుతున్నాయని వివరించారు. ఈ పరిశ్రమకు సంబంధించి కంసెంటు ఫర్ ఆపరేషన్ గడువు ఏడాది ఫిబ్రవరి 3 తో ముగిసింది. ప్రస్తుతం ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్నారు. పి సి బి అధికారుల తప్పుడు నివేదిక ఇటీవల నల్గొండ పిసిబి రీజినల్ ఆఫీసర్ పరిశ్రమను సందర్శించి అన్ని నిబంధనలు పాటిస్తున్నారని నివేదిక ఇచ్చారు. కానీ వాస్తవానికి అక్కడ ఇప్పటికి సత్రజని వ్యవస్థ పనులు జరుగుతూనే ఉన్నాయి కనీసం సీ ఎఫ్ఓ పత్రంపై ఆర్వో సంతకం కూడా కాలేదు. ఇలాంటి తప్పుడు నివేదికలు ఇవ్వడం వెనుక ఉన్న మతలబు ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం ఈ అక్రమ పరిశ్రమపై గ్రామపంచాయతీ అధికారులు ఎమ్మార్వో కి కలెక్టర్ కి పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేదు. ఫిర్యాదులను కేవలం పిసిబికి పంపి చేతులు దులుపుకుంటున్నారే తప్ప అక్రమంగా నడుస్తున్న కంపెనీ పై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు.

## శ్రీ శ్రీశివరామ క్షేత్ర ఆలయం లో ఘనంగా అన్నప్రసాద వితరణ

### ముఖ్య అతిధిగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి కోమటిరెడ్డి లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు, ఫిబ్రవరి,16,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన అన్నదాన మహోత్సవం ఆధ్యాత్మికత, సేవా తత్వం, సామాజిక బాధ్యతలను అద్భుతంగా అన్నదాత ముచ్చపోతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పుణ్య కార్యక్రమాన్ని శివస్వాములతో కలిసి శాసన సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ . కోమటిరెడ్డి లక్ష్మీ రాజ్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శుభారంభం చేశారుభక్తజనులకు స్వయంగా అన్నప్రసాదం ఓడించిన సేవామూర్తిత్వాన్ని పాల్గొన్నారు అనంతరంఆలయానికి విచ్చేసినఆలయ కమిటీ చైర్మన్ పాల్వాయి చెన్నారెడ్డి గారు, కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి, వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పాలకూరి రమాదేవి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ,మండల కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు ,ఇతర ప్రముఖులు, గ్రామ పెద్దలు, శివభక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# నందికొండ చైర్మన్‌గా మానస స్వర్ణ,

**వైస్ చైర్మన్‌గా రాజాప్రసాద్ ప్రమాణ స్వీకారం**

**మున్సిపల్ కార్యాలయంలో అట్టహాసంగా పాలకవర్గ ప్రమాణస్వీకారం**

**నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

**ప్రజలకు జవాబుదారీగా ఉంటూ నందికొండ అభివృద్ధికి కౌన్సిలర్లు కృషి చేయాలని**

**ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి పిలుపు**

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి**

నందికొండ మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం కొలువుదీరింది జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయం లో సోమవారం నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కమిషనర్ అశోక్ రెడ్డి ఘనంగా ఏర్పాటు చేశారు,జిల్లా ప్రత్యేక అధికారి టి, విజయేందర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై,నూతన కౌన్సిలర్లచే ప్రమాణ స్వీకారం చేయించారు, ముందుగా మున్సిపాలిటీలోని 12 మంది కౌన్సిలర్లు పదవీ బాధ్యతలు స్వీకరిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు,అనంతరం చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభమైంది కాంగ్రెస్ పార్టీకి చెందిన 10 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా 12వ వార్డు కౌన్సిలర్ మానస స్వర్ణ పేరును చైర్మన్ గా ప్రతిపాదించారు ఆ తరువాత వైస్ చైర్మన్‌గా గౌడవర్తి రాజాప్రసాద్ పేరును ప్రతిపాదించగా మెజారిటీ సభ్యులు మద్దతు తెలపడంతో వీరిద్దరి ఎన్నిక ఖరారైంది,ప్రమాణ స్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు విజయ విహార్ అతిథి గృహంలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు




తెలిపారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీగా ఉంటూ,నందికొండ అభివృద్ధికి కౌన్సిలర్లు ప్రత్యేక కృషి చేయాలి ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కౌన్సిలర్లు పని చేయాలని సూచించారు,నందికొండ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుంది వార్డుల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గొప్ప దైవజనులు బిషప్ సి. హెచ్. జయరాజు ఇక సెలవు -

ఘన వీడ్కోలు పలికిన వేలాది క్రైస్తవులు

– బిషప్ దుర్గం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 16 ( ప్రజా జ్యోతి ):నార్కట్ పల్లి మండల కేంద్రంలో సి. ఎఫ్. జి. చర్చ్ వ్యవస్థాపకులు గొప్ప దైవజనులు సీనియర్ పాస్టర్ బిషప్ సి. హెచ్. జయరాజు ( 62) గత కొంతకాలంగా ఆనారోగ్యం తో బసవతారక హాస్పిటల్ హైదరాబాద్ చికిత్స పొందుతూ నిన్న మధ్యాహ్నం మృతి చెందిన విషయం ఉమ్మడి నల్గొండ జిల్లాను కలిసివేసిందని వారి ప్రార్థివ దేహానికి పూల మాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్, చార్లెట్ చారిటబుల్ ఫౌండేషన్ సూర్యాపేట వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వారికి భార్య రెచల్ ఇద్దరు కుమార్తెలు వున్నారని వేల మంది ఆత్మీయ బిడ్డలను సంపాదించారాని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ పాస్టర్ చింత మనిషే, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ క్రైస్తవ నాయకులు పోకల అశోక్, సీనియర్ నాయకులు మర్రి రాజు, నకిరేకల్ నియోజకవర్గ పెలోషిప్ పాస్టర్స్ అధ్యక్షులు రెవ. వేముల హనోక్, బిషప్ వై. సమర్పణ కుమార్ ఝాన్సీ రాణి ,తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు బాకీ పరంజ్యోతి,చింత సుధాకర్,పాస్టర్ రావుల అబ్రామ్, పాస్టర్ ఏసురత్నం,పాస్టర్ జిల్లా సంసన్ పాస్టర్ జీవప్రకాష్ బల్లెం, పాస్టర్ నామ మోజెష్, కత్తుల యెహోవా దాసు తదితరులు పాల్గొన్నారు



# రాచకొండ లోని ప్రాచీన శివాలయ పునర్నిర్మాణానికి కృషి చేస్తా

**“ప్రజాజ్యోతి” వార్తకు మరో భారీ స్పందన**

**కోటి విరాళం ప్రకటించిన ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్**

**రాచకొండ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈఎల్వి భాస్కర్**

**సంస్థాన్ నారాయణపురం,**

ఫిబ్రవరి 16, (ప్రజాజ్యోతి) : “ప్రజాజ్యోతి” పత్రిక వార్తకు మరో భారీ స్పందన లభించింది. రాచకొండలోని ప్రాచీన శివాలయం ఇతర దేవాలయాల అభివృద్ధికి కోటి విరాళం అందజేయనున్నట్లు ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ప్రకటించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం రాచకొండలోని భారీ శివలింగం వద్ద, లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాచకొండలో ప్రాచీన శివాలయం నిర్మాణం మధ్యలో ఆగిపోయిన విషయాన్ని ప్రజాజ్యోతి పత్రిక మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం వార్తను ప్రచురించిన సంగతి తెలిసిందే. ప్రజాజ్యోతి పత్రిక వార్తకు స్పందించిన ఈ ఎల్వి భాస్కర్ మాట్లాడుతూ ప్రాచీన శివాలయం నిర్మాణానికి తన ఫౌండేషన్ ద్వారా కోటి రూపాయలను విరాళంగా అందజేయనున్నట్లు రాజప్ప కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఆదివారం రాచకొండ శివలింగాన్ని సందర్శించిన సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం మధ్యలో ఆగిపోయిన ప్రాచీన శివాలయ పునర్ నిర్మాణం చేపట్టనున్నట్లుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. సోమవారం ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ తన వంతుగా కోటి రూపాయల విరాళాన్ని



ప్రకటించడంతో రాచప్ప సమితి సలహాదారు కడారు అంజిరెడ్డి, అధ్యక్షుడు బద్దుల కృష్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి సూరపల్లి వెంకటేశం, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈఎల్వి భాస్కర్ ను రాజప్ప సమితి సభ్యులు ఘనంగా సన్మానించారు.



# కోదాడ మున్సిపల్ పీఠం ‘హస్తం’ వశం:

**చైర్‌పర్సన్‌గా ఎర్నేని కుసుమ,**

**వైస్ చైర్మన్‌గా మల్లీశ్వరి!**

**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పర్యవేక్షణలో ఏకగ్రీవ ఎన్నిక..**

**రిసార్ట్ నుండి నేరుగా మున్సిపల్ కార్యాలయానికి అభ్యర్థులు**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో కోదాడను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాం:**

**నూతన పాలకవర్గం**

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 16( ప్రజాజ్యోతి):**

కోదాడ పురపాలక సంఘం ఎన్నికల పర్వం సోమవారం అత్యంత ఉత్కంఠభరితంగా ముగిసింది. భారీ మెజారిటీతో మున్సిపాలిటీని కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ, నేడు జరిగిన పరోక్ష ఎన్నికల్లో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను ఏకగ్రీవంగా దక్కించుకుంది. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్‌గా దేవరపల్లి







మల్లీశ్వరి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్ శిబిరం నుండి నేరుగా బస్సులో కోదాడ చేరుకున్నారు. గత మూడు రోజులుగా హైదరాబాద్‌లోని రహస్య శిబిరంలో ఉన్న కాంగ్రెస్ కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి స్వయంగా ప్రత్యేక లగ్జరీ ఏసీ బస్సులో మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. ఇతర పార్టీల ప్రలోభాలకు తావు లేకుండా, అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య అభ్యర్థులను నేరుగా ఎన్నికల హాలులోకి తీసుకువెళ్లారు.

**ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులు**

35 మంది కౌన్సిలర్లు ఉన్న కోదాడ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రక్రియ లాంఛనంగా సాగింది. ఎర్నేని కుసుమ పేరును కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు ప్రతిపాదించగా, షఫీ బలపరిచారు. వైస్ చైర్మన్ ఎన్నిక: దేవరపల్లి మల్లీశ్వరి పేరును కొల్లా కోటిరెడ్డి ప్రతిపాదించగా, షాబుద్దీన్ బలపరిచారు. మరే ఇతర అభ్యర్థులు పోటీలో లేకపోవడంతో వీరిద్దరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి ప్రకటించి, వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అభ్యర్థులకు ఎన్నికల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

**కోదాడను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధికి నూతన పాలకవర్గం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వంలో కోదాడను రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. నూతన చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ మాట్లాడుతూ,తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో ఎంపికైన ఈ నూతన పాలకవర్గం, రాబోయే ఐదేళ్ల కాలంలో పట్టణ రూపురేఖలను




మార్చడమే ధ్యేయంగా పనిచేయాలని నిర్ణయించుకుందని. ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, మిషన్ భగీరథ నీటి సరఫరా క్రమబద్ధీకరణ, మరియు అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. నూతన పాలకవర్గంపై కోదాడ ప్రజలు భారీ ఆశలు పెట్టుకున్నారని. ముఖ్యంగా ట్రాఫిక్ సమస్యలు, పారిశుద్ధ్య నిర్వహణలో మార్పులు రావాలని పట్టణ వాసులు కోరుకుంటున్నారు. “మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అండతో కోదాడకు నిధుల వరద పారించి, రాష్ట్రాన్నే ఆకర్షించే విధంగా అభివృద్ధి చేస్తాం” అని నూతన చైర్‌పర్సన్ ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎన్నికల ఫలితాల తర్వాత సాగిన క్యాంపు రాజకీయాలు విజయవంతంగా ముగిశాయి. ప్రత్యర్థి పార్టీల ‘ఆపరేషన్ ఆకర్ష్’కు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా, అభ్యర్థులందరినీ ఏకతాటిపై ఉంచి చైర్మన్ ఎన్నికను ఏకగ్రీవం చేయడం ద్వారా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తన రాజకీయ చతురతను చాటుకున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ విజయంతో కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పట్టు మరింత బలపడింది.

**భారీ బందోబస్తు – మిన్నంటిన సంబరాలు**

డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించడంతో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నిక అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు పట్టణంలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. మున్సిపల్ కార్యాలయం వెలుపల జై ఉత్తమ్, జై పద్మావతి అంటూ నినాదాలు మిన్నంటాయి.



# మున్సిపల్ కార్యాలయంలో విజేతల కోలాహలం:

## పూల బోకెలు,గజమాలలతో ఘన సన్మానం!

## ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో అభ్యర్థులకు సత్కారాల వెల్లువ..

## మున్సిపల్ పీఠం కైవసంపై హర్షాతిరేకాలు

**కోదాడ రూరల్ , ఫిబ్రవరి 16( ప్రజాజ్యోతి) :**



కోదాడ మున్సిపల్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న అనంతరం పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. చైర్‌పర్సన్‌గా ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్‌గా దేవరపల్లి మల్లీశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గెలిచిన అభ్యర్థులకు పట్టణ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఘన సన్మానం మరియు సత్కార కార్యక్రమాలు నిర్వహించారు.

**ముఖ్య నాయకుల సమక్షంలో శుభాకాంక్షల వెల్లువ**

వివిధ వార్డుల నుండి భారీ మెజారిటీలతో విజయం సాధించిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, పిసిసి డెలిగేట్



చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మరియు సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబులు పూల బోకెలు అందజేసి ఘనంగా సత్కరించారు. అభ్యర్థులకు శాలువాలు కప్పి, గజమాలలతో మున్సిపాలిటీ ఆవరణలోనే ప్రత్యేకంగా సన్మానించి తమ శు భాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిల సమర్థవంతమైన నాయకత్వంలో కోదాడ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించారని కొనియాడారు. గెలిచిన కౌన్సిలర్లు తమ వార్డులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని వారు సూచించారు.ఈ సన్మాన కార్యక్రమం జరుగుతున్నంత సేపు కార్యకర్తలు జై ఉత్తమ్, జై పద్మావతి అంటూ చేసిన నినాదాలతో మున్సిపల్ ఆవరణ హోరెత్తింది.సత్కార గ్రహీతల కృతజ్ఞతలు సన్మానం అందుకున్న నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు మాట్లాడుతూ.. తమ విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అండగా నిలిచిన ప్రతి ఓటరుకు రుణపడి ఉంటామని, పట్టణ అభివృద్ధిలో భాగస్వాములవుతామని హామీ ఇచ్చారు.అభ్యర్థులను చూసేందుకు, శుభాకాంక్షలు తెలిపేందుకు పట్టణంలోని వివిధ వార్డుల నుండి అభిమానులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మిఠాయిల పంపిణీతో మున్సిపాలిటీ కార్యాలయం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ ఎలక్షన్లో వార్డు ఇంచార్జ్ లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# హాలియా మున్సిపల్ చైర్మన్ గా చింతల చంద్రారెడ్డి

## - వైస్ చైర్మన్ గా గౌని రాజా రమేష్ యాదవ్




**హాలియా,ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపల్ చైర్మన్ గా ఏడవ వార్డు కౌన్సిలర్ చింతల చంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేశారు.వైస్ చైర్మన్ గా1వ వార్డు కౌన్సిలర్ గౌని రాజా రమేష్ యాదవ్ ఎన్నికయ్యారు.మొత్తం 12 వార్డుల్లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 11 వార్డులు గెలుచుకోగా బీఆర్ఎస్ ఒక వార్డు గెలుచుకున్నది.దీంతో మున్సిపాలిటీలో కాంగ్రెస్ కు ఆదిక్యం లభించింది.గెలుపొందిన కౌన్సిలర్లు సోమవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం హాలియా పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ల పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. మూడవ వార్డు కౌన్సిలర్ కుందూరు వెంకట్ రెడ్డి కౌన్సిల్ సమావేశానికి గైర్హాజరయ్యారు. దీంతో 11మంది కౌన్సిల్ సభ్యులతో సమావేశం నిర్వహించినట్లు ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి తెలిపారు. అనంతరం 12:30 గంటలకు చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది.ఈ మేరకు కౌన్సిల్ సమావేశంలో ఆరవ వార్డు కౌన్సిలర్ బొంగరాల యేసు రాజు చైర్మన్ అభ్యర్థిగా చింతల చంద్రారెడ్డిని ప్రతిపాదించగా 9 వ వార్డు కౌన్సిలర్ చేరుపల్లి ముత్యాలు ఆమోదం తెలిపారు. దీంతో ఎన్నికల అధికారి శేఖర్ రెడ్డి చంద్రారెడ్డిని చైర్మన్ గా ఎన్నికైనట్లు ప్రకటించారు. వైస్ చైర్మన్ గా ఒకటవ వార్డు కౌన్సిలర్ గౌని రాజా రమేష్ యాదవ్ పేరును 11 వ వార్డు కౌన్సిలర్ దేపావత్ ప్రసాద్ బాబు ప్రతిపాదించగా రెండవ వార్డు కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ సైదులు ఆమోదించారు.దీంతో వైస్ చైర్మన్ ఎన్నిక పూర్తయింది.వెంటనే నూతనంగా ఎన్నికైన చైర్మన్,వైస్ చైర్మన్ లతో ఎన్నికల అధికారి శేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.దీంతో 11 మంది కౌన్సిల్ సభ్యులతో సమావేశం నిర్వహించినట్లు ఎన్నికల అధికారి శేఖర్ రెడ్డి తెలిపారు.మున్సిపల్ చట్టం 20 ప్రకారం నూతన సభ్యుల కమిటీ ఎన్నిక పూర్తయినట్లుగా ఆయన ప్రకటించారు.నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్ విప్ జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీని కైవసం చేసుకోవడంతో నాయకులు కార్యకర్తలు ఆనందోత్సవాలు నిర్వహించారు. శాలువాలు కప్పి సన్మానిస్తూ టపాకాయలు పేలుస్తూ జై కాంగ్రెస్ నినాదారులతో విజయోత్సవాలు జరిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్,పెద్దిరెడ్డి ఉపేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సీఐ దేవి రెడ్డి సతీష్ రెడ్డి, ఎస్ ఐ లు బండి సాయి ప్రశాంత్,ఉప్పు సురేష్ బందోబస్తు నిర్వహించారు.



# కంఠ మహేశ్వర స్వామి ఆలయానికి 40 వేల విరాళం

**తుంగతుర్తి, ఫిబ్రవరి 16,(ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కంఠమహేశ్వర స్వామి ఆలయనికి గ్రామ సర్పంచ్ రమేష్ 40 వేల రూపాయల ఆర్థిక సహాయం ఇరవై వేల రూపాయల విలువ గల విద్యుత్ సామాగ్రి సోమవారం గౌడ సంఘం నాయకులకు అందజేశారు. అలాగే ఉప సర్పంచ్ మహేష్ ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా 5 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ ఆధ్యాత్మిక అభివృద్ధికి ఆలయాలు కేంద్ర బిందువులని, ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వర్దెల్లి లింగయ్య, వగలగాని వెంకన్న, లింగయ్య,ఉషాను, వీరయ్య ,నారాయణ సత్యనారాయణ ,సందీప్, అశోక్ ,నాగరాజు, రాము ,బిక్షం ,మల్లయ్య, మంగయ్య ,ఉప్పలయ్య ,వీరభద్రం,మహేష్ పాల్గొన్నారు



# కౌన్సిలర్లను సన్మానించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**హాలియా,ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి)**

ఇటీవల జరిగిన హాలియా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి హాలియా మున్సిపాలిటీని కైవసం చేసుకున్నది.సోమవారం ప్రమాణ స్వీకారం అనంతరం ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో కలిశారు.ఈ సందర్భంగా విజేతలకు ఎమ్మెల్యే జైవీర్ పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి మౌలిక వసతుల మెరుగుదల పారిశుధ్యం తాగునీటి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని నూతన కౌన్సిలర్లకు సూచించారు.పట్టణ అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,పీసీసీ డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి,పిల్లి ఆంజనేయులు, కొమ్మన బోయిన శేఖర్,కుకడాల ఆంజనేయులు,మజ్జిగపు అశోక్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ చింతల దీప్తి నూతన కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.



# వీడిన ఉత్కంఠ..!

## మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ గా చిలుకూరి సుధా బాలు, వైస్ చైర్మన్ గా గుడిపాటి శిరీష నవీన్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 16,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణం లో గత మూడు రోజులుగా కొనసాగిన ఉత్కంఠకు సోమవారం తెరపడింది. మిర్యాలగూడ మున్సిపల్







చైర్మన్ గా చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గా గుడిపాటి శిరీష నవీన్ లు ఏకగ్రీవంగాఎన్నికయ్యారు. గ్రేడ్ వన్ మున్సిపాలిటీ గా ఉన్నమిర్యాలగూడలో 48 వార్డులు ఉండగా, ఈనెల 13న జరిగిన ఓట్ల లెక్కింపు లోఅత్యధికంగా కాంగ్రెస్ పార్టీ 31 వార్డులు చేజెక్కించుకుంది. దీంతో చైర్మన్ ఎవరు కానున్నారో అనే విషయంపై పట్టణ ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటూ ఉత్కంఠతతో ఎదురు చూశారు. అధికార పార్టీ కావడంతో చైర్మన్ పదవి కోసం ప్రధానంగా నాలుగు పేర్లు నూకల కవితా వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరి సుధా బాలకృష్ణ, గుడిపాటి శిరీష నవీన్, మిట్టపల్లి శ్రీదేవి వెంకటేష్ ల పేర్లు తెర మీదికి వచ్చాయి. ఎవరికి వారు అధిష్టానం వద్ద ముమ్మర ప్రయత్నాలు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటిస్తూ జనరల్ స్థానం రిజర్వేషన్ అయిన మున్సిపల్ పీఠాన్ని బీసీ సామాజిక వర్గానికి చెందిన చిలుకూరి సుధా బాలకృష్ణకి ఇస్తూ మూడు రోజుల సస్పెన్స్ కు తెరదించింది. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి ప్రాధాన్యతనిస్తూ వైస్ చైర్మన్ పదవిని గుడిపాటి శిరీష నవీన్ కు కేటాయించింది. జనరల్ సీట్లో కూడా బీసీలకు ప్రాధాన్యత కల్పించడం పట్ల కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ నిర్ణయం పై పట్టణంలో పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం అవుతుంది. ఇది కాంగ్రెస్ పార్టీకి రాబోయే కాలంలో కలిసి వచ్చే అంశంగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**హుజూర్ నగర్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)**

హుజూర్‌నగర్ మున్సిపల్ కౌన్సిలర్లు గా ఎన్నికైన సభ్యులచే ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ శ్రీనివాసులు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ప్రమాణ స్వీకారం చేయించారు.
హుజూర్‌నగర్ మున్సిపల్ పరిధిలో 28 వార్డులకు గాను
కాంగ్రెస్19,బీఆర్ఎస్4,సీపీఎం1,సిపిఐ1,
స్వతంత్రులు 3 స్థానాలలో గెలుపొందారు.
గెలుపొందిన సభ్యులచే ప్రమాణ స్వీకారం చూపించిన రిటర్నింగ్ అధికారి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్డీవో శ్రీనివాసులు ధృవీకరణ పత్రాలు అందచేశారు.
వార్డులవారిగా గెలుపొందిన కౌన్సిలర్లు..
1వవార్డ్ మోదాల కామేశ్వరి సైదులు (కాంగ్రెస్), 2వవార్డ్ కోడి జ్యోతి ఉపేందర్ (కాంగ్రెస్), 3వవార్డ్ సులువ నాగలక్ష్మి చంద్రశేఖర్ (కాంగ్రెస్), 4వవార్డ్ దొంతిరెడ్డి పద్మారెడ్డి (కాంగ్రెస్), 5వవార్డ్ ఎరగాని సుష్మా మురళీ (కాంగ్రెస్), 6వవార్డ్ శీలం






నాగమణి శ్రీనివాస్ ( సిపిఎం), 7వవార్డ్ వల్లేపు నాగరాజు (బిఆర్ఎస్), 8వవార్డ్ ఉదయ బాను (కాంగ్రెస్), 9వవార్డ్ బొల్లెద్దు దనమ్మ (కాంగ్రెస్), 10వవార్డ్ చెన్నగాని సైదులు( సిపిఐ), 11వవార్డ్ పులిచింతల వెంకటరెడ్డి (కాంగ్రెస్), 12వవార్డ్ అమరారపు ప్రవీణ్ (స్వతంత్ర ), 13వవార్డ్ చిన్నపంగు సావిత్రి (కాంగ్రెస్), 14వవార్డ్ దగ్గుపాటి కవిత బాబురావు (స్వతంత్ర), 15వవార్డ్ నల్లగొండ సుజాత చంటి (బిఆర్ఎస్), 16వవార్డ్ చిట్టిపోతుల భద్రమ్మ (బిఆర్ఎస్), 17వవార్డ్ బెల్లంకొండ సంధ్య అమర్ (బిఆర్ఎస్), 18వవార్డ్ జక్కుల మల్లయ్య (కాంగ్రెస్).
19వవార్డ్ వల్లపుదాసు కృష్ణ (స్వతంత్ర), 20వవార్డ్ దొంతగాని శ్రీనివాస్ (కాంగ్రెస్), 21వవార్డ్ తన్నీరు మల్లికార్జున్ రావు (కాంగ్రెస్), 22వవార్డ్ అమరబోయిన ఊహ సతీష్ (కాంగ్రెస్), 23వవార్డ్ అట్లూరి మంజుల హరిబాబు (కాంగ్రెస్), 24వవార్డ్ యడ్ల విజయ్ (కాంగ్రెస్), 25వవార్డ్ కోతి సంపత్ రెడ్డి (కాంగ్రెస్), 26వవార్డ్ బెల్లంకొండ లలిత శ్రీనివాస్ (కాంగ్రెస్), 27వవార్డ్ తండు.ప్రసాద్ (కాంగ్రెస్), 28వవార్డ్ నందిగామ శ్రీనివాస్ (కాంగ్రెస్) లు ప్రమాణం చేశారు. అనంతరం కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఛైర్మన్ గా దొంతగాని శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ గా తన్నీరు మల్లికార్జున్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు చందా శ్రీనివాస్, ఎమ్. అశోక్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# పనకబండలో ఉచిత పశువుల గర్భకోశ చికిత్స శిబిరం

**మోత్కూర్ ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం లోనీ పనకబండ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువుల గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి మోత్కూర్ ఎడి డాక్టర్ మోతిలాల్, పశువైద్యాధికారి డాక్టర్ అనిల్ రెడ్డి, జేవిఓ నాగరాజు, గోపాలమిత్ర సూపర్వైజర్ శ్రీను, బి. సాయి, విఎ గౌసియా, గోపాలమిత్రులు పి. సత్యనారాయణ, ఎం. సతీష్, బి. మల్లేష్, డి. శ్రీను తదితరులు హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ లోతుకుంట్ల రేణుక అనిల్ మరియు గ్రామ రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోత్కూర్ ఎడి డాక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ, ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కట్టని పశువులు ఉన్నా, ఎదగని పశువులు ఉన్నా, నిల్వ రాని పశువులు ఉన్నా లేదా ఏదైనా కారణంతో పశువు కట్టకపోయినట్లయితే ఈ శిబిరంలో వైద్యసేవలు పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సర్పంచ్ లోతుకుంట్ల రేణుక అనిల్ గ్రామ రైతులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. పశువైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ దూడలకు నటల మందులు ఇవ్వడం, సమతుల్య పశుగ్రాసం అందించడం, గేదెల ఎద లక్షణాలను గుర్తించడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. శిబిరంలో పలు పశువులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సలు అందించారు. రైతులు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.



# మున్సిపల్ ఎన్నికల ఖర్చుల వివరాలు తెలియ పరచాలి



## మున్సిపల్ ఎన్నికల అధికారి కృష్ణారెడ్డి

ఆలేరు ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి

మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, 45 రోజులలోపు తమ ఎక్స్పెండేచర్ , ఖర్చుల వివరాలు ఎన్నికల అధికారులకు తెలియజేయాలని, ఆలేరు మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ ఆర్డిఓ కృష్ణారెడ్డి అన్నారు.ఆలేర్ పట్టణంలో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు తో పాటు మరో ఐదుగురు కౌన్సిల్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారని చెప్పారు. నెలలో ఒకసారి కౌన్సిల్ సమావేశంనిర్వహించబడుతుందని, క్యాజువల్ మీటింగ్ లేదా, ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని, ఆథరైటిగా సమావేశం ఏర్పాటు చేస్తారని,ప్రమాణస్వీకారం చేయని మిగిలిన సభ్యులు ప్రమాణస్వీకారం చేసుకొని సమావేశంలో పాల్గొంటారని చెప్పారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ వి ఆంజనేయులు, మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నందికొండ చైర్మన్ మానస స్వర్ణకు ఘన సన్మానం

## సన్మానించి అభినందించిన కర్ణ బ్రహ్మానంద రెడ్డి

నాగార్జున సాగర్ ఫిబ్రవరి16 ప్రజా జ్యోతి

నందికొండ మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మానస స్వర్ణ సుమన్ ను రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానంద రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు,సోమవారం ఆమె నివాసానికి చేరుకున్న బ్రహ్మానంద రెడ్డి,ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కర్ణ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ నందికొండ అభివృద్ధిలో మానస స్వర్ణ కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,వార్డుల వారీగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ఆయన కోరారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చైర్మన్ చొరవ చూపాలని సూచించారు,మానస స్వర్ణ సన్మానం అనంతరం చైర్మన్ మానస స్వర్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు నందికొండను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు,తనను కలిసిన రాష్ట్ర నాయకులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో కేరళ సురేష్,స్థానిక నాయకులు,కార్యకర్తలు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.



# ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవాలి

## శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

## కౌన్సిలర్లు బాధ్యతలు పని చేస్తే భవిష్యత్తులో పెద్ద నాయకులవుతారు

## ప్రజలు ఆశీర్వదించారు పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం

## ఎమ్మెల్యే వేముల వీరేశం

## ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల లో విజయం సాధిస్తాం



చిట్యాల ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

నిత్యం ప్రజలలో ఉంటూ వారి కష్టసుఖాలలో తోడుగా నిలవాలి అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు.



మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించిన కౌన్సిలర్ సోమవారం ప్రమాణ స్వీకారం అనంతరం అధికార పార్టీ కాంగ్రెస్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలో బిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్యవైశ్య సంఘం చైర్మన్ సుజాత, డిసిసి జిల్లా అధ్యక్షులు పూర్ణ కైలాస నేత నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో ఆయన కలిసి పాల్గొన్నారు. అనంతరము నూతనంగా ఎన్నికైనటువంటి మునిసిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు, గాలి యాదమ్మ లింగయ్య, కోనేటి ఎల్లయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ గౌడ్, కుక్కల లతా రాజేష్, కుక్కల మోహన్, ఏర్పుల పరమేష్, మునగాల సందీప రామిరెడ్డి శాలువాతో సత్కరించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం దక్కినందుకు గర్వపడాలి కౌన్సిలర్ పదవిని బాధ్యతగా నిర్వహిస్తే భవిష్యత్తులో పెద్ద నాయకులు ఎదుగుతారు చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించారు అభివృద్ధి చేస్తాను ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం ఉంచారని పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పటం కట్టారని పేర్కొన్నారు రాబోయే



ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి వార్డును సమగ్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు ఇండ్లు లేని పేదలకు ఇండ్లను కేటాయిస్తామని తెలిపారు ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు బతుకమ్మకుంట అభివృద్ధికి రెండు కోట్లు కేటాయించామని తెలిపారు ఎన్నికల వరకు రాజకీయం ఇకపై అభివృద్ధి చేయమని అన్నారు ఎన్నికలలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు చిట్యాల పట్టణమును అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా నాయకులు పోకల దేవదాస్, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, ఎంపీ మాజీ చైర్మన్ పందిరి శ్రీను, పాటి నర్సిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకన్న, పాటి మాధవరెడ్డి, పాటి మాధవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసిం, జడల చినమల యాదవ్, జనగాం రవీందర్, ఎస్కే ఇబ్రహీం, కంభంపాటి సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్‌గా గడ్డం స్వప్న, వైస్ చైర్మన్‌గా పల్లెర్ల వెంకన్న ఎన్నిక

**కొలువుదీరిన మోత్కూర్ మున్సిపల్ నూతన పాలకవర్గం**

**ప్రమాణ స్వీకారం చేసిన 12 మంది కౌన్సిలర్లు**

**మోత్కూర్ ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం కొలువుదీరింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లు సోమవారం స్థానిక పాత గ్రామ పంచాయతీ భవనంలో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రత్యేక అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ జి. సురేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా సాగింది.కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం అనంతరం జరిగిన ఎన్నికలో మున్సిపల్ చైర్మన్‌గా గడ్డం స్వప్న సోమనర్సయ్య, వైస్ చైర్మన్‌గా పల్లెర్ల వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి పేర్లను ఎన్నికల అధికారి అధికారికంగా ప్రకటించడంతో అనుచరులు, పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. మొత్తం 12 వార్డులకు గాను ఎన్నికైన ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో పల్లెర్ల వెంకన్న (1వార్డు -కాంగ్రెస్), కుర్మిళ్ల ప్రమీల (2వార్డు -కాంగ్రెస్), సుల్తాన్ స్వామి (3వార్డు-బీఆర్ఎస్), కొండ శోభ (4వార్డు -బీఆర్ఎస్), మొగుళ్ళ అనురాధ (5వార్డు-స్వతంత్ర), గడ్డం స్వప్న (6వార్డు-కాంగ్రెస్), గనగాని శైలజ (7వార్డు -కాంగ్రెస్), పన్నాల శ్రీవిద్య (8వార్డు-కాంగ్రెస్), బీసు




శ్రీకాంత్ గౌడ్ (9వార్డు -కాంగ్రెస్), నల్ల మధు యాదవ్ (10వార్డు -బీఆర్ఎస్), కారుపోతుల వెంకన్న (11వార్డు -కాంగ్రెస్), మెంట రమణ (12వార్డు-కాంగ్రెస్) ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ గడ్డం స్వప్న మాట్లాడుతూ.. మోత్కూర్ పట్టణ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరి సహకారంతో మోత్కూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు.

# మిర్యాలగూడ ను మోడల్ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దుతాం...!

**- నూతన చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ**

**మిర్యాలగూడ,ఫిబ్రవరి 16,( ప్రజాజ్యోతి ):**

అందరి సహకారంతో మిర్యాలగూడను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని నూతన మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అన్నారు. సోమవారం చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమకు మొదటి నుంచి అండగా ఉన్న సేవే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. అవినీతిరహిత పాలనతో పట్టణ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు.



# కార్పొరేటర్లు అంకితభావంతో పనిచేయాలి



**పార్టీలకతీతంగా అభివృద్ధి**

**కార్పొరేటర్లు పేదల సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలి**

**నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ఎన్ని నిధులైన తీసుకొస్తా**

**రాష్ట్ర రోడ్డు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న మంత్రి**

**నల్లగొండ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి )**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు మేయర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం నగర అభివృద్ధికి మంచి సంకేతమని, శుభ సూచికమని రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రపి శాఖ మంత్రి




కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ నగర మేయర్ కార్యాలయ సమావేశ మందిరంలో నగర మేయర్, డిప్యూటీ మేయర్ ,కార్పొరేట్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నల్గొండ కార్పొరేషన్ పరిధిలోని 48 మంది కార్పొరేటర్లకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.అధికారంలో ఉన్నంత కాలం కార్పొరేటర్లు ప్రజలకు అంకితభావంతో సేవ చేయాలని మంత్రి సూచించారు. ఏ సమస్య వచ్చినా ముందుగా మేయర్ దృష్టికి, అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం 5 వేల కోట్ల రూపాయల ఫ్రీ కరెంటు బిల్లు చెల్లించిందని, ఒక్కో కుటుంబానికి సుమారు 50 వేల రూపాయల వరకు కరెంటు బిల్లు భారం తగ్గించామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. గతంలో ఎంపీగా తనకు ఉన్న పరిచయాలతో ఢిల్లీ నుంచి నిధులు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. 700 కోట్ల రూపాయలతో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.అభివృద్ధి ఇప్పుడు మీ చేతుల్లో ఉందని కార్పొరేటర్లకు స్పష్టం చేశారు. మేయర్‌తో సమన్వయం చేసుకుని నల్గొండ నగర అభివృద్ధికి కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజకీయ విభేదాలు పక్కనపెట్టి అన్ని పార్టీల కార్పొరేటర్లు అభివృద్ధి కోసం ఏకమవ్వాలని సూచించారు.మూడేళ్లపాటు రాజకీయాలకు దూరంగా ఉండి, పూర్తిగా అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అన్నారు. తనకు పదవులు ముఖ్యమేమీ కావని, అభివృద్ధే ముఖ్యమని స్పష్టం చేశారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గెలిచిన ప్రతి ఒక్కరూ అభివృద్ధి కోసం కృషి



చేయాలని, మూడేళ్లలో నల్గొండ కార్పొరేషన్ జాతీయ స్థాయి అవార్డు సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. నగరంలో శానిటేషన్ వ్యవస్థ సరిగా లేదని, వెంటనే మెరుగుపరచాలని అధికారులకు ఆదేశించారు. ఈ మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎంఐఎం ఎమ్మెల్సీ ఆఫన అలీ , నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంఎ హఫీజ్ ఖాన్ , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పలువురు కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ :నల్లగొండ జిల్లా మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కేశ శంకర్ యాదవ్

నిడమనూరు, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి): సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని నల్లగొండ జిల్లా మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కేశ శంకర్ యాదవ్ డిమాండ్ చేస్తు కలెక్టర్ కు వినతి పత్రంచేశారు.సోమవారం నల్గొండ కలెక్టర్ కార్యాలయంలో సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల





చేయాలని సర్పంచ్ లు డిమాండ్ చేస్తూ కలెక్టర్ కు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.అదే విధంగా నిడమనూరు మండలానికి సంబంధించినటువంటి 29 గ్రామపంచాయతీలో గాను ఒక కోటి 26 లక్షల 18630 రూపాయలు రావాల్సి ఉన్నాయి .కేంద్ర ప్రభుత్వ 15 ఫైనాన్స్ నిధుల నుండి వెంటనే పెండింగ్ చెల్లించాలని కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో ముప్పారం మాజీ సర్పంచ్ అల్లం శ్రీను ,గుంటుపల్లి మాజీ సర్పంచ్ సైదులు, బొక్క మంతలపాడు మాజీ సర్పంచ్ పిల్లి రమేష్ యాదవ్ , వల్లభపురం మాజీ సర్పంచ్ నన్నెబోయిన రవి , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్మల మాత పండుగ

**హాలియా,ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి)**

హాలియా పట్టణంలోని నిర్మల చర్చిలో నిర్మల మాత పండుగను భక్తులు భక్తి ప్రపత్తులతో సోమవారం జరుపుకున్నారు.ప్రతి వ్యక్తి నీతి నిజాయితీ సోదర భావంతో మెలగాలని ఈ సందర్భంగా నల్లగొండ బిషప్ ధమన్ కుమార్ చెప్పారు.స్థానిక ఫాదర్ మాదాను ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో పదిమంది గురువులు సిస్టర్లు అనేకమంది భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో చెన్ను వెంకట్ రెడ్డి, డొమినిక్,బాలస్వామి,వేలాంగణి రెడ్డి,శౌ రెడ్డి,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల బందోబస్త్ ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

## నల్లగొండ జిల్లాలో ప్రశాంతం వాతావరణంలో ముగిసిన మున్సిపల్ ,కార్పొరేషన్ ల ఎన్నిక

**నల్లగొండ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి )**

నల్లగొండ జిల్లాలో మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు ఆరు మున్సిపాలిటీలలో నిర్వహించిన మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఈ ఎన్నికల సందర్భంగా ప్రజాస్వామ్య రాజ్యాంగబద్ధ ప్రక్రియను కాపాడేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రతి దశలోనూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసి,అభ్యర్థులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. చట్టవిరుద్ధంగా గుంపులు గుమికూడడం, నినాదాలు చేయడం, ఉద్రిక్తతలకు దారితీసే చర్యలను పూర్తిగా నిషేధించి శాంతి భద్రతలను కాపాడినట్లు వివరించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం కూడా పరిస్థితులను సమీక్షిస్తూ ఎటువంటి శాంతి భంగం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసే ఈ ఎన్నికల





ప్రక్రియలో సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం, ప్రజలకు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

# బిఆర్ఎస్ నూతన కార్పొరేటర్ లను అభినందించిన కంచర్ల

**9 మంది కార్పొరేటర్లు కు సన్మానం**

**కెసిఆర్ కి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కృతజ్ఞతలు**

**నల్గొండ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్ల ప్రమాణస్వీకారం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పక్షాన గెలిచిన 9 మంది కార్పొరేటర్లు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వారితో సమావేశమై తమపై నమ్మకం ఉంచి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చి గెలిపించినందుకు పార్టీ అధ్యక్షులు కెసిఆర్ కి, నల్లగొండ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. నిరంతరము ప్రజలకు,పార్టీకి అందుబాటులో ఉంటూ ప్రజలిచ్చిన తీర్పును గౌరవిస్తూ ప్రజాసమస్యలపై కార్పొరేషన్ లో ప్రస్తావిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నగర అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మారగోని గణేష్ తో పాటు కార్పొరేటర్లుగా ఎన్నికైన పెరిక యాదయ్య, పేర్ల మల్లీశ్వరి, రత్నగిరి తారకమ్మ, కుందూరు దీపిక, మారగోని భవాని, బాణావత్ దీప్లా, దొడ్డి రమేష్, మందడి లిఖిత, గోపగోని స్వాతి మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చైర్మన్ ను సన్మానించిన తహసిల్దార్ రఘు



**హాలియా,ఫిబ్రవరి16(ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ గా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన చింతల చంద్రారెడ్డిని అనుముల తాహసిల్దార్ రఘు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ ఐ నవీన్ కుమార్ పిల్లి ఆంజనేయులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మున్సిపాలిటీ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సూర్యాపేట మున్సిపల్ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమును సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమును ఎన్నిక అధికారి సూర్యాపేట ఆర్డీవో వేణు మాధవరావు, సహాయ ఎన్నిక అధికారి, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ అభ్యర్థులు హాజరయ్యారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనుల పరిశీలన

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**ఆలేరు ఫిబ్రవరి 16 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో ఇంకా మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడుతూ గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని వార్డులో ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తయ్యాయి ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు నిర్మాణం అయినంతవరకు బిల్లులు వచ్చాయా అని అడిగితే మూడు బిల్లులు వచ్చాయని లబ్ధిదారులు కలెక్టర్ కు వివరణ ఇచ్చారు. మిగిలిన పనులు కూడా పూర్తి చేస్తే చివరి బిల్లు కూడా వస్తుందని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఉపాధి హామీ జాబు కార్డు లేదని తెలపడంతో వెంటనే పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసి జాబ్ కార్డు ఇప్పించాలని ఆదేశాలు జారీ చేశారు. రెండో విడుదల కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది కాబట్టి మీ గ్రామంలో ఇప్పటివరకు మంజూర అయినంతవరకు ఇండ్ల పనులు త్వరగా పూర్తిచేస్తే కొత్త ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు లబ్ధిదారులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ మున్సిపాలిటీలో యువ మహిళా హవా

**అతి పిన్న వయసులోనే కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం**

**5వ, 8వ వార్డుల్లో ప్రత్యర్థులకు చుక్కలు చూపించిన నారీమణులు**

హుజూర్ నగర్ ఫిబ్రవరి 16 ( ప్రజా జ్యోతి)

రాజకీయాలంటే కేవలం అనుభవజ్ఞుల ఇలాకా కాదు అది సమాజ సేవకు యువతకు దొరికిన అద్భుతమైన వేదిక అని నేటి తరం యువ మహిళలు నిరూపిస్తున్నారు. లక్షల జీతాలు వచ్చే సాఫ్ట్‌వేర్ హేచార్ ఉద్యోగం,ఉన్నత చదువులను పక్కనపెట్టి వార్డు కౌన్సిలర్లు గా పోటీ చేసి విజయం సాధించి సోమవారం ప్రమాణ స్వీకారం గావించారు. తాజాగా ఎంబీఏ చదివిన కోలా ఉదయ్ భాను,యరగని సుష్మ మురళి మున్సిపాలిటీ ఎన్నికల బరిలో నిలిచి గెలిచారు. 5వ వార్డులో యరగని సుష్మ మురళి ఆమె ప్రత్యర్థి పై 242 ఓట్ల బారి మెజారిటీ సాధించింది అదేవిధంగా 8వ వార్డులో కోల ఉదయభాను 58 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది. ఇద్దరు యువ మహిళా నాయకులు ప్రజా సేవే మా ధ్యేయం అంటూ అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు.





# పదవులు శాశ్వతం కాదు అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలి

**చండూరు ఫిబ్రవరి 16(ప్రజా జ్యోతి)**

నల్లగొండ జిల్లా చండూరు మున్సిపల్ లో నూతంగా ఎన్నికైన చైర్మెన్,వైస్ చైర్మెన్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం,ఆత్మీయ సన్మాన సమావేశంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్లను సన్మానించిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పదవులు శాశ్వతం కాదు,అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలి. నమ్మకం తో గెలిపించిన ప్రజలకు అండగా, అందుబాటులో ఉండాలి. అన్ని నియోజకవర్గాల కంటే మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిలో వెనకపడింది. అధికారంలో ఉన్నాం మునుగోడు అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి. హైద్రాబాద్ తరహాలో అన్ని రంగాలలో చండూరు మున్సిపాలిటీనీ అభివృద్ధి చేసుకోవాలిఅని,గతంలో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన చైర్మెన్,కౌన్సిలర్లు పార్టీలు మారి ప్రజలను మోసం చేశారు.గతంలో గెలిచినవారు పార్టీలు మారి మోసం చేశారు. ఇప్పుడు గెలిచిన వారు ఎవరు పార్టీలు మారకుండా ఆత్మవిశ్వాసం తో పని చేయాలి అని తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఋషిపాక వాసు, కోడి సుష్మ, కలిమికుండ పారిజాత,కటకం రమేష్, డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస్ నేత,మాజీ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, చండూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరివి ఓంకారం,చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరి బాబు,మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న, నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# దళితులను రక్షించేందుకు జాతీయ ఎస్సీ కమిషన్ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది

**కర్ల రాజేష్ హత్య కేసుపై అధికారులపై జాతీయ ఎస్సీ కమిషన్ ఆగ్రహం**





సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):దళితులను రక్షించేందుకు జాతీయ ఎస్సీ కమిషన్ నిరంతరం కృషి చేస్తుందని జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్ర రావు స్పష్టం చేశారు.సోమవారం కోదాడ పట్టణంలో ఇటీవల పోలీసు లాక్ ఆఫ్ డెత్ కు గురైన కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేష్ తల్లి లలితమ్మతో రాజేష్ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ నుండి మంజూరైన పెన్షన్ పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అడిషనల్ డీజీ చౌహాన్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సమక్షంలో రాజేష్ తల్లి లలితమ్మకు అందజేశారు.అనంతరం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమీషన్ సభ్యులు మాట్లాడుతూ, కర్ల రాజేష్ కేసు పత్రికల్లో చూసి జాతీయ ఎస్సీ కమిషన్ సుమోటో కింద కేసు నమోదు చేసిందన్నారు. కమిషన్ కేసులో ప్రవేశించిన అనంతరం ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, రాజేష్ మృతి పై నేటి వరకు చార్జి సీటు ఎందుకు వేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు చార్జిషీట్ కు సమయం కోరారని కాగా కమిషన్ చార్జిషీటు వెంటనే దాఖలు చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. కేసులో బాధ్యులైన సిఐపై చర్య తీసుకోవడమే కాక, ఎస్సైపై వెంటనే చర్యలు తీసుకోవాలని అడిషనల్ డీజీ, జిల్లా ఎస్పీలని ఆదేశించారు. పది రోజుల్లో రీ పోస్టుమార్టం చేసి నివేదికను అందించాలని ఆదేశించారు. 1989 జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సెక్షన్ 4 ప్రకారం కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు జవాబు ఇవ్వకపోతే నిర్లక్ష్యపు యాక్ట్ ప్రకారం సస్పెన్షన్ తో పాటు ఆరు నెలలు జైలు ఉంటుందని హెచ్చరించారు. రాజేష్ తల్లికి పెన్షన్ మంజూరు చేయడం జరిగిందని, మూడు రోజుల్లో ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లేదా ఉన్న స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, మూడు ఎకరాల భూమి ఇచ్చేందుకు కలెక్టర్ అంగీకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అడిషనల్ డిజి డిఎస్ చౌహాన్, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ నరసింహ, ఆర్డీవో సూర్యనారాయణ, డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి, తదితరులు పాల్గొన్నారు.

# 10వ డివిజన్ నూతన కార్పొరేటర్ గా ప్రమాణ స్వీకారం పిల్లి కృష్ణంరాజు యాదవ్

నల్గొండ టౌన్ ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి)

నల్గొండ నగర పాలక సంస్థ పరిధిలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా పూర్తైనది. పోలింగ్ ప్రక్రియ ద్వారా కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం, అలాగే మేయర్ ,డిప్యూటీ మేయర్ ఎన్నిక అన్ని దశలుగా విజయవంతంగా నిర్వహించబడినది. నల్గొండ 10 వ డివిజన్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్పొరేటర్ గా ప్రమాణస్వీకారం చేసిన పిల్లి కృష్ణంరాజు యాదవ్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేశారు.



# సూర్యాపేటలో కాంగ్రెస్ మున్సిపల్ ఎన్నికల భారీ విజయోత్సవ ర్యాలీ

**రెండేళ్ల కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరించారు**

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి సూర్యాపేట మున్సిపాలిటీని ప్రజలు హస్తగతం చేశారు**

**చైర్ పర్సన్,వైస్ చైర్మన్ కు 31 మంది కాంగ్రెస్,3 స్వతంత్ర కౌన్సిలర్ల మద్దతు**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16(ప్రజాజ్యోతి):గత రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీలో తిరుగులేని విజయాన్ని అందించారని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ అంజద్ అలీ అన్నారు.సూర్యాపేట మున్సిపాలిటీలో 31 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ తన కౌన్సిలర్లతో పాటు మరో ముగ్గురు స్వతంత్ర కౌన్సిలర్లను కలుపుకొని చైర్ పర్సన్ గా మొరిశెట్టి నివేదిత లక్షాది, వైస్ చైర్మన్ గా మహమ్మద్ షఫీ ఉల్లాను ఎన్నుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం పట్టణంలో భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా మున్సిపల్ పాలక వర్గంతో కలిసి భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీలో ప్రజలు కాంగ్రెస్ ను ఆదరించారని అన్నారు.అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టి సూర్యాపేట మున్సిపాలిటీ హస్తగతం చేశారన్నారు.గత పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రజా సమస్యలను విస్మరించిందని అన్నారు. గత ప్రభుత్వాల్లో జాతీయ రహదారిపై ఉన్న సూర్యాపేట జిల్లా కేంద్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సూర్యాపేట మున్సిపాలిటీ అన్ని రంగాల్లో ఆదర్శంగా ఉంచి అభివృద్ధిలో నెంబర్ వన్ గా చేస్తామన్నారు.ప్రజాసేవ చేయాలనే కృత నిశ్చయంతో ఉన్న నాయకులకే పార్టీ టికెట్లు కేటాయించిందని, అదే తమ అభ్యర్థుల విజయానికి కారణమైందన్నారు.కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లంతా నిబద్ధతతో ప్రజాసేవ కోసం ముందుకు వచ్చారని వారంతా ప్రజల మధ్యలో ఉంటూ ఎప్పుడు ఎలాంటి సమస్య వచ్చిన అండగా ఉంటారన్నారు.సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మొరిశెట్టి నివేదిత లక్షాది ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ, అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలందరికీ అందిస్తారని ఆకాంక్షించారు.సూర్యాపేట మున్సిపాలిటీ హస్తగతం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఈ విజయం మాజీ మంత్రి దివంగత రాంరెడ్డి దామోదర్ రెడ్డికి అంకితమంటూ నినాదాలు చేశారు.ఈ ఎన్నికల్లో టికెట్ దక్కని నాయకులకు కో ఆప్షన్, రాష్ట్ర స్థాయిలో డైరెక్టర్ పదవులను నియమించనున్నట్లు తెలిపారు.మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా కుమ్మరికుంట్ల వేణుగోపాల్ ను అధిష్టానం అనుమతితో ఖరారు చేసినట్లు డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య ప్రకటన విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.



# శాంతిభద్రతల పరిరక్షణలో 'పోలీస్' చాకచక్యం:

**డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ శివశంకర్‌లకు పట్టణ ప్రజల కృతజ్ఞతలు**

**వ్యూహరచనలో చాణక్యుడిలా!**

**కోదాడ టౌన్ సీఐ శివశంకర్:**

**కోదాడ రూరల్. ఫిబ్రవరి 16( ప్రజాజ్యోతి )**

: పట్టణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా ముగించడంలో కోదాడ పోలీస్ యంత్రాంగం సఫలీకృతమైంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుండి చైర్మన్ ఎన్నిక వరకు ప్రతి అడుగులోనూ వ్యూహాత్మకంగా వ్యవహరించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉక్కుపాదం మోపిన పోలీసుల తీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.మున్సిపల్ ఎన్నికల వంటి సున్నితమైన సమయంలో ఘర్షణలకు తావులేకుండా కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తూ, పటిష్టమైన బందోబస్తు ప్రణాళికలను రూపొందించారు. డీఎస్పీ ఆదేశాలను అక్షరాలా పాటిస్తూ, క్షేత్రస్థాయిలో టౌన్ సీఐ శివశంకర్ తన సిబ్బందితో కలిసి అహర్నిశలు శ్రమించారు. ఎన్నికల ప్రచారంలో వార్డులు వేడెక్కినప్పుడు,ఓటింగ్ రోజున ఓటర్లు నిర్భయంగా ఓటు వేసేలా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.కౌంటింగ్ కేంద్రం వద్ద ఎంతో ఉత్కంఠ నెలకొన్నప్పటికీ, ఎక్కడా చిన్నపాటి ఉద్రిక్తతకు కూడా తావులేకుండా నిరంతరం నిఘా ఉంచారు.ఓటింగ్ సమయంలో ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు సీఐ స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దిన తీరు సామాన్య ప్రజలను ఆకట్టుకుంది.సాధారణంగా పోలీసులంటే భయం ఉంటుంది, కానీ శివశంకర్ ఈ ఎన్నికల సమయంలో వ్యవహరించిన తీరుతో ప్రజల్లో ఒక రకమైన 'క్రేజ్' సంపాదించుకున్నారు. "మా పట్టణానికి ఇలాంటి సమర్థవంతమైన అధికారి ఉండాలి" అంటూ ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

**ఘర్షణలకు 'చెక్'.. ట్రాఫిక్‌కు 'క్లియర్'**





రాజకీయ పార్టీల మధ్య ఘర్షణలు జరగకుండా నిరంతరం వార్డుల్లో పర్యటిస్తూ, ప్రత్యర్థులను కూడా కలుపుకుపోతూనే శాంతిభద్రతల విషయంలో మాత్రం ఎక్కడా రాజీ పడలేదు.ఓటింగ్ కేంద్రం వద్ద వేల సంఖ్యలో జనం ఉన్నా, ఒక్క చిన్న అవాంఛనీయ సంఘటన కూడా జరగకుండా ఆయన నిర్వహించిన బందోబస్తు అద్భుతం. ట్రాఫిక్ ఎస్సై మరియు సిబ్బందిని సమన్వయం చేస్తూ, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చైర్మన్ ఎన్నిక ప్రక్రియను విజయవంతం చేశారు.ఎన్నికలను ఒక పండగలా నిర్వహించేలా తోడ్పడిన డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించిన సీఐ శివశంకర్, ఎస్సై సుధీర్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, మరియు ఇతర పోలీస్ సిబ్బందికి పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు మరియు సాధారణ ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. పోలీసుల అప్రమత్తత వల్లనే కోదాడ మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని వారు కొనియాడారు.

# ఘనంగా శ్రీ పార్వతి భీమలింగేశ్వర స్వామి ఆలయం లో మహా శివరాత్రి పూజలు

**హుజూర్ నగర్, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి):**

పట్టణంలో శ్రీ పార్వతి భీమ లింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మొదలుకొని సోమవారం వరకు తెల్లవారుజాము నుంచే అభిషేకాలు అర్చనలు ప్రారంభమయ్యాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. రాత్రి 11:00 వరకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, 12 గంటలకు లింగోద్భవ కాలంలో విశేష అభిషేక కార్యక్రమాలు జరిగాయి. తదుపరి రాత్రి ఒంటిగంటకు శ్రీ స్వామివారి శాంతి కళ్యాణ్ వైభవంగా జరిగింది.కళ్యాణ మహోత్సవంలో ఆరుగురు జంటలు పీటల మీద కూర్చుని కళ్యాణ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు గజ్జి ప్రభాకర్, కీతా మల్లికార్జున్, కంచర్ల శ్రీనివాసరెడ్డి, చిన్నం సురేష్, పొనుగుపాటి అశోక్, కాంతి రెడ్డి, కోట సూర్య ప్రకాష్ రావు, నరసింహమూర్తి, వెంకటేశ్వరరావు తదితరులు



పాల్గొన్నారు.

